www.netifocusnews.com
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

శుక్రవారం 20, సెప్టెంబర్ 2024 పేజీలు: 04



# పెద్దమందడి రహదారికి మహర్దశ




- 36కోట్లు మంజూరు చేయించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి..
- పంచాయితీ రోడ్డు నుంచి ఆర్అండ్‌బి రోడ్డుగా మారే అవకాశం
- జీవో జారీ కాగానే పనులు ప్రారంభించనున్నట్లు వెల్లడించిన ఎమ్మెల్యే మెగా రెడ్డి
- హర్షం వ్యక్తం చేస్తున్న మండల ప్రజలు

2వ పేజీలో..



## మాదిగల మేలుకొలుపు యాత్ర వాల్ పోస్టర్ ఆవిష్కరణ

- పాల్గొన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీ మల్లు రవి
- జిల్లాల వారీగా మాదిగలకు రిజర్వేషన్ కల్పించాలి: పిడమర్తి రవి

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్–సెప్టెంబర్ 19:**

ఈ నెల 19న డాక్టర్ పిడమర్తి రవి ఆధ్వర్యంలో మాదిగల మేలుకొలుపు యాత్ర 12% రిజర్వేషన్ సాధనకై జిల్లాల వారీగా మాదిగల రిజర్వేషన్ కల్పించాలని ప్రధానమైన డిమాండ్ తో మాదిగల మేలుకొలుపు యాత్రకు సంబంధించిన వాల్ పోస్టర్లను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తన నివాసంలో నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి, మాజీ పార్లమెంట్ సభ్యుడు పసునూరి దయాకర్, ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మిగతా 2లో..

# అచ్చంపేట నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణస్వీకారం



### మార్కెట్ కమిటీ చైర్పర్సన్‌గా అంతటి రజిత, వైస్ చైర్‌పర్సన్‌గా ఆర్.వెంకటయ్య ప్రమాణ స్వీకారం..

- ఆరడుగుల హరీష్ రావు ప్రభుత్వంపై అప్రతిష్ట పాలు చేసేలా తప్పుడు ఆరోపణ తగవు
- మంత్రి జూపల్లి కృష్ణారావు
- పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తను పదవులు కల్పిస్తాం
- ఎమ్మెల్యే వంశీకృష్ణ

2లో..



# పెద్దమందడి రహదారికి మహర్దశ

వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్ (జి.శ్రీనివాస యాదవ్ జగత్ పల్లి):





ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న పెద్దమందడి మండ ల రహదారికి మహర్దశ రానుంది. మండల కేంద్రం నుండి వనపర్తి జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే మణిగిల్ల, జగత్ పల్లి మీదుగా 12కిలోమీటర్ల ప్రయాణం చేయా ల్సి ఉంది. అయితే వనపర్తి నుంచి రాజనగరం శివారు లోని బాపనిగేరి వరకు రోడ్లు భవనాల శాఖ పరిధిలో సుమారు నాలుగు కిలోమీటర్లు డబల్ రోడ్డు వేశారు. అక్కడినుండి జగత్ పల్లి, మణిగిల్ల మీదుగా పెద్దమంద డి మండల కేంద్రానికి పంచాయతీరాజ్ శాఖ కు చెం దిన ఎనిమిది కిలోమీటర్ల సింగిల్ రోడ్డు గుంతలు ఏర్ప డి ప్రయాణం చేయాలంటేనే నరకయాతనగా ఉండేది. పంచాయతీ రాజ్ శాఖ పరిధిలో అధిక భాగం సింగిల్ రోడ్డు ఉండడంవల్ల ఆ శాఖకు నిధుల కొరత ఉండడం తో కనీసం మరమ్మతులకు నోచుకోకపోయేది. ఈ తరు ణంలో గత ఏడాది జరిగిన శాసనసభ ఎన్నికల్లో వనపర్తి నియోజకవర్గం నుంచి పెద్దమందడి మండలానికి చెంది న మేఘారెడ్డి వనపర్తి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేగా ఎన్నికైన తొలినాళ్లలోనే మండ ల కేంద్రంలో అధికారులు ఏర్పాటు చేసిన మండల సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రధానంగా మండల కేంద్రం నుంచి వనపర్తికి వెళ్లే రహదారిపై సంబంధిత పంచాయతీరాజ్ శాఖ అధికారితో చర్చించారు. పంచాయతీరాజ్ శాఖ పరిధిలో ఉండడంవల్ల మరమ్మత్తులతోపాటు డబల్ రోడ్డు ఏర్పాటుకు నోచుకోవడం లేదని సంబంధిత అధికారి ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. ఈ నేపథ్యంలోనే పంచాయతీరాజ్ శాఖ నుంచి రోడ్లు భవనాల శాఖకు కన్వర్షన్ చేయాలని చాలాసార్లు రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికలు పంపినప్పటికీ పనులు కావడంలేదని ఆ అధికారి ఎమ్మెల్యే మేఘారెడ్డి దృష్టికి తెచ్చారు. దీంతో ఆయన తన సొంత మండలానికి డబల్ రోడ్డు ఏర్పాటు చేసేందుకు ప్రత్యేక దృష్టి నిలిపి ప్రభుత్వంతో చర్చించి పంచాయతీరాజ్ శాఖ నుంచి రోడ్లు భవనాల శాఖకు కన్వర్షన్ చేయిస్తూ 36కోట్లు మంజూరు చేయించారు. అలాగే నిధుల మంజూరుకు సంబంధించిన జీవో కూడా రెండు, మూడు రోజుల్లో విడుదల కానుందని ఆయన ఫోకస్ న్యూస్ ప్రతినిధికి చెప్పారు. జీవో జారీ అయిన వెంటనే పనులు ప్రారంభించేందుకు ముహూ ర్తం ఖరారు చేస్తామని గత ప్రభుత్వ హయాంలో పాలకులు, పెద్దమందడి రోడ్డును పట్టించుకోకపోవడం వల్లనే మండల ప్రజలు నరకయాతన అనుభవించారని గుర్తు చేశారు. 36కోట్లతో చేపట్టే డబల్ రోడ్డు పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజల రాకపోకలకు ఎలాంటి ఆటంకం లేకుండా కృషి చేయనున్నట్లు ఆయన తెలిపారు.



## పంచాయితీ కార్యదర్శులపై నాయకుల కన్నెర్ర

- మండల స్థాయి రాజకీయ పార్టీ ప్రతినిధుల సమావేశం
- గ్రామాలలో పంచాయితీ కార్యదర్శుల పనితీరు సరిగ్గా లేదు
- కొత్తగా వచ్చిన ఓటరు లిస్టులో అన్ని అవకతవకలే

నేటి ఫోకస్ న్యూస్, పెద్దవంగర-సెప్టెంబర్ 19:

మండలంలోని ఎంపిడిఓ కార్యాలయంలో గురువారం గ్రామ పంచాయితీ ఓటర్ల జాబితా పబ్లికేషన్ లో భాగంగా మండల స్థాయి పొలిటికల్ పార్టీ ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేశారు మండల ఎంపిడిఓ వేణుమాధవ్. మండల కేంద్రములో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల నుంచి వివిధ పార్టీల ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆ సమావేశంలో ఒక్కొక్క గ్రామం నుండి పార్టీల నాయకులు మాట్లాడుతూ గ్రామాలలో పంచాయితీ కార్యదర్శుల పనితీరు సరిగ్గా లేదు అని, గ్రామంలో పంచాయితీ సెక్రటరీలు కొంత మందితోనే గ్రామానికి సంబంధించిన అంశాలను,విషయాలను చర్చిస్తున్నారని వారికే గ్రామానికి సంబంధించిన విషయాలను తెలియజేస్తున్నారని ,గ్రామంలో ఓటెద్దు పొకటలో పంచాయితీ కార్యదర్శులు నడుస్తున్నారని సమావేశంలో మండలంలోని అన్ని గ్రామాల పార్టీ నాయకులు ఆ కార్యక్రమంలో ఎంపిడిఓ ముందు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. వెంటేనే పంచాయితీ కార్యదర్శులను అడిగి తెలుసుకోవాలని,గ్రామంలో అందరినీ సమానంగా చూడాలని, గ్రామానికి సంబంధించిన అన్ని అంశాలను అలాగే విషయాలను తెలియజేస్తూ గ్రామంలోని అన్ని పార్టీల నాయకులతో కలిసి గ్రామ అభివృద్ధికి తోడ్పడేలా ఉండాలని, అలా చేస్తున్న మండలంలోని గ్రామ పంచాయితీ కార్యదర్శులపై చర్యలు తీసుకోవాలని మండల ఎంపిడిఒకు సూచించారు. ఇప్పుడు గ్రామాల్లోకి కొత్తగా వచ్చిన ఓటరు జాబితాలో అన్ని అవకతవకలు ఉన్నాయని వెంటేనే వాటిని సరిదిద్దాలని ఎంపిడిఓను వివిధ రాజకీయ పార్టీల నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల జిల్లా,మండలాల నాయకులు పాల్గొన్నారు.



## అచ్చంపేట నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణస్వీకారం





అచ్చంపేట, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) -ఆర్.భరత్ సెప్టెంబర్ 19:

అచ్చంపేట నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంతటి రజిత, వైస్ చైర్మన్ ఆర్ వెంకటయ్య లతోపాటు 16మంది డైరెక్టర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమం గురువా రం ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ డాక్ట ర్ మల్లురవి, ఎమ్మెల్సీల దామోదర్ రెడ్డి, బిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి హాజరై వారిని పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ..గత ప్రభు త్వం ఎనిమిది లక్షల కోట్ల అప్పు మన ముందు ఉంచిందని విమర్శించిన మంత్రి గత నిరంకుశ పాలన పోయి స్వచ్ఛత ఇందిరమ్మ రాజ్యం, ప్రజాస్వామ్య పాలనరావడానికి ము మ్మాటికి పార్టీ కార్యకర్తలు నాయకులే కారణమన్నారు. కార్యకర్తలు పార్టీ కోసం నిస్వార్థంగా ఎవరు పనిచేసిన పద వులనేటివి వారి దరికి చేరుతాయని, అందుకు నిదర్శనం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్ని సామాజికవర్గాలను సమన్వయ పరిచేలా అన్ని వర్గాల వారికి నామినేటెడ్ పదవులు కల్పించిన తీరే నిదర్శనం అన్నారు.

### అర్హులందరికీ రెండు లక్షల రుణమాఫీ..

ఆరడుగుల హరీష్ రావు ప్రతిపక్ష నాయకుడు ప్రభు త్వాన్ని అప్రతిష్టపాలు చేసేలా అసత్య ఆరోపణలు చేస్తు న్నాడని విమర్శిస్తూ.. మీరు చేసిన తప్పిదం వల్లే కోట్ల వడ్డీ చెల్లించాల్సిన దైనందిన స్థితికీ కారకులని ఎద్దేవ చేస్తూ గడిచిన 10ఏళ్లలో రైతు ప్రభుత్వం అని చెప్పుకొని రైతుల రుణమాఫీ చేయలేదని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకుం టుందని, ఈ క్రమంలో కొన్ని సాంకేతిక కారణాల చేత రెండు లక్షల రుణమాఫీ కొందరికి కాలేదని.. అలాగే రెండు లక్షల పైన ఉన్న వారికి కూడా రుణమాఫీ చేసే ప్రభుత్వం సాంకేతిక సమస్యలు తలెత్తకుండా ఆలోచన చేస్తుందని.. రెండు లక్షల రుణమాఫీ తప్పకుండ మాఫీ జరుగుతుందన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలోని అచ్చంపేట నియోజకవర్గంను సీఎం రేవంత్ రెడ్డి అండదండలతో విద్య వైద్యం టూరిజం అన్ని రంగాలలో అగ్రగామిగా ఉండబోతుందన్నారు. రికార్డితే డొక్కానిందని తమ ఆరోగ్యం కోసం వైద్య కేంద్రాలలో వైద్యం చేయించుకోలేక అప్పుల పాలవుతున్నారని దానిని గమనించిన ఈ ప్రభుత్వం పథకాన్ని 10లక్షల వరకు పెంచిందని, ఏ ఏ కార్పొరేట్ వైద్య కేంద్రాలలో ఆరోగ్యశ్రీ పథకాన్ని అమలు చేస్తున్నారో అందుకు సంబందించిన ఒక పుస్తకాన్ని విడుదల చేస్తున్నామన్నారు. ఆటపాటలతో కూడిన వాతావరణం ఉండాలని యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలని సూచించారు.

### ప్రతిపక్షాలు అస్తిత్వం కోల్పోయాయి..

సీఎం రేవంత్ రెడ్డి రైతుల పక్షపాతి అని, క్యాబినెట్ సమావేశం జరగబోతుందని ఈ సమావేశంలో కొన్ని కారణాల చేత మిగిలిపోయిన రెండు లక్షల రుణమాఫీ సంబంధించిన కసరత్తు అధికారులు పూర్తి చేశారని ఈ విషయం పై సి ఎం ప్రకటన చేస్తానన్నారని ఎంపీడాక్టర్ మల్లు రవి అన్నారు. తమ అస్తిత్వం కోల్పోయి అసత్య ఆరోపణలు చేస్తు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారని దానిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అంతకుముందు ఎమ్మెల్సీ కూచుకుల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అందించే నాణ్యమైన విత్తనాలను అలాగే రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర, ఇతర సౌకర్యాల విషయంలో నూతన కమిటీ దృష్టి పెట్టాలని సూచించారు.

## మాదిగల మేలుకొలుపు యాత్ర వాల్ పోస్టర్ ఆవిష్కరణ

(మొదటిపేజీ తరువాయి..)

చైర్మన్ మువ్వ విజయబాబు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రఘునాథ్ యాదవ్, తుళ్లూ రు బ్రహ్మయ్య, తెలంగాణ మాదిగ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు గడ్డ యాదయ్య మాదిగ లు హాజరై కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ పిడమర్తి రవి మాట్లా డుతూ... మాదిగల మేలుకొలుపు యాత్రను రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతుందని మాదిగలు ప్రతి ఒక్కరు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాతకోటి కరుణ, జేరిపోతుల సాయన్న, దేవరకొండ నరేష్, నక్క మహేష్, చిలుక సంతోష్, అంకపాక సంపత్, బిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బోరెల్లి సురేష్, మీసాల మహేష్, రేవంత్ పాల్గొన్నారు.

## రుణమాఫీ చేయాలన్న రైతులను అరెస్టు చేయడం ఖండిస్తున్నాం – మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:


రెండు లక్షల రుణమాఫీ అమలు చేయాల న్న రైతులను అరెస్టు చేయడాన్ని తాము తీవ్రం గా ఖండిస్తున్నామని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రంలో నేటికీ రెండు లక్షల రుణమాఫీ జరగలేదని ప్రశ్నించిన రైతులను అరెస్టు చేయడం ప్రభు త్వానికి తగదని హితవు పలికారు. ఆగస్టు 15 వరకు రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించి ఆగస్టు 15 దాటిపో యినా రుణ మాఫీ మాత్రం చేయకుండా అరచేతిలో స్వర్గం చూయిస్తున్నారని విమర్శిం చారు. రెండు లక్షల రుణమాఫీ కోసం రైతులు అంతకుమించిన దానికి వడ్డీ కడ్డీ రుణమాఫీ కోసం ఎదురు చూస్తున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ వ్యవహారం చూస్తుంటే పిల్లికి చెలగాటం.. రైతులకు ప్రాణ సంకటంలా మారిందని చలోక్తులు విసిరారు. ప్రజా పాలన అంటూనే ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్నారని రుణమాఫీ విషయంలో ప్రభుత్వ ధమననీతిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆయన తెలిపారు.



## ఘనంగా కార్పొరేటర్ ప్రభుదాస్ జన్మదిన వేడుకలు

**నేటి ఫోకస్ న్యూస్, కాప్రా:**

హెచ్.బి కాలనీ కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్ జన్మదిన వేడుకలను హెచ్.బి కాలనీ వార్డ్ ఆఫీసులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ప్రభుదాస్ ను అభిమానులు శాలువా తో ఘనంగా సన్మానించారు. అనంతరం కేకును కట్ చేసి జన్మదిన వేడుక సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, మహిళా నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## గిరిజన సంక్షేమ శాఖలో 9 ఏఎన్ఎం ఔట్సోర్సింగ్ ప్రతిపాదన నియమానికి దరఖాస్తు ఆహ్వానం

**అచ్చంపేట, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భరత్ సెప్టెంబర్ 19:**

2024–25 విద్య సంవత్సరమునకు ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు, ప్రీమెట్రిక్ మరియు పోస్ట్ మెట్రిక్ వసతి గృహల యందు ఔట్సోర్సింగ్ ప్రాతిపాదికన అర్హులైన గిరిజన మహిళ అభ్యర్థులు నుండి దరఖాస్తు ఆహ్వానించబ డుతున్నాయి.జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయం, నాగర్ కర్నూల్ దరఖాస్తు దారు ఇంటర్ ఉత్తీర్ణులై, ప్రభుత్వ గుర్తింపు పొందిన విద్యాసంస్థలో 18 నెలలు ఏఎన్ఎం శిక్షణలో ఉత్తీర్ణులై ఉండాలి.లేదా దానికి సమానమైన అర్హత కలిగి ఉండాలి.గిరిజన సంక్షేమ విద్యా సంస్థలలో పని చేసిన అనుభవం కలిగిన వారికి 20% వెయిటేజీ ఇవ్వబడును. ( ఒక సంవత్సరానికి గాను 5 % చొప్పున గరిష్టంగా నాలుగు సంవత్సరాలకు వెయిటేజీ ఇవ్వబడును)ద్వారా అర్హత పరీక్షల్లో మెరిట్ మార్కులు మరియు గిరిజన సంక్షేమ విద్యా సంస్థలలో పనిచేసిన అనుభవానికి వెయిటేజీ ఉండును నెలకు రూ.22,750/- వేతనం ఉండు ను, ఔట్సోర్సింగ్ ఏజెన్సీ ద్వారా భర్తీ చేయబడును పోస్ట్ ల సంఖ్య : 09 ఈ పోస్ట్ లు గిరిజన కేవలం మహిళలు మాత్రమే దరఖాస్తు చేయవలెను.ఆసక్తి మరియు అర్హత గల అభ్యర్థులు తమ దరఖాస్తు అవసరమైన అన్ని పత్రాలలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయం, నాగర్ కర్నూల్ నందు తేదీ: 23.09.2024 సాయంత్రం 5.00 లోపు సమర్పించవలెను.

# ఓటర్ లిస్ట్ల ఉన్న అవకతవకలపై వివిధ పార్టీల నాయకులతో సమీక్ష సమావేశం

- ఓటర్ లిస్టులో అవకతవకలపై ఏ ఊర్లో సమస్య ఉన్న ఆ సమస్యపై అభ్యంతరాలు తెలపాలని సూచన
- నర్సింగరావు ఎంపీడీవో తొర్రూర్

**తొర్రూర్, (నేటి ఫోకస్ న్యూస్)-సెప్టెంబర్ 19:**

పట్టణ కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం లో పట్టణ గ్రామాల వారిగా ఓటర్ లిస్టులో ఉన్న అవకతవగలపై అభ్యంతరాలు తెలపాలని గురువారం వివిధ పార్టీల నాయకులతో విలేకరులతో ఎంపీడీవో నర్సింగరావు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలో 31 గ్రామ పంచాయతీలు ఉన్నాయని అందులో ఎలాంటి అవకతవకలు ఉన్న కాంగ్రెస్ టీఆర్ఎస్ బీజేపి, ప్రజా ప్రతినిధులు, అభ్యంతరం వ్యక్తం చేస్తున్న ఓటర్లు ఆయా గ్రామాలకు చెందిన కార్యదర్శులకు, గ్రామాల వారిగా దరఖాస్తు తో పాటు తమకు కూడ దరఖాస్తు ద్వారా అభ్యంతరాలు తెలియజేస్తే వాటిని సరిచేస్తామని అన్నారు, ఈ సమీక్ష సమావేశానికి విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, తొర్రూరు పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్, టీఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పసుమర్తి సీతారాములు, బిజెపి నాయకులు అలిసేరి రవిబాబు, కర్నాలకు చెందిన బాధితుడు తమ ఓటు హక్కు గతంలో ఉన్న వార్డులో కాకుండా వేరే ఎనిమిదో వార్డులో ఉన్నదని ఒకచోట



ఉన్న ఓటును మరొక చోటికి మార్చే రైట్స్ ఎవరి చ్చారని ఎంపీడీవో నర్సింగరావును ప్రశ్నించారు. అంతేకాకుండా ఒక కుటుంబంలో కొత్తగా ఓటు వచ్చిన వారిని చేర్చుల జాబితాలో చేర్చి ఆ కుటుం బంతో సీరియల్ గా ఉండకుండా చేయడం ఏమిటని ప్రశ్నించారు. కొన్ని ఓట్లు రెండు ప్రాంతాలలో ఉన్నాయ ని వాటిని ఆధార్ కార్డు ఆధారంగా వారిని పిలిపించి ఎక్కడ ఓటు హక్కు ఉండాలో అడిగి అక్కడే ఓటు ఉండే విధంగా చేసి మరోచోట ఉండకుండా డిలీట్ చేసే అవకాశం అధికారం మీకు లేదా అని ప్రశ్నించారు. అందుకు వారు ఎవరైనా రెండు చోట్ల ఓటు హక్కు ఉన్న విషయం దృష్టికి వస్తే తమ దృష్టికి తీసుకురా వాలని మేము తీర్మానం చేసి కలెక్టర్ గారికి పంపిస్తా మని అన్నారు. అంతేకాకుండా కొంతమంది ప్రజా ప్రతినిధులు ఓటర్ లిస్టులో అవకతవకలపై ఏ ఊర్లో అభ్యంతరాలు ఉంటే ఆ గ్రామంలోనే వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు ఒకచోట సమావేశమై అభ్యంతరాలు వ్యక్తం చేయాలని, వారు అభిప్రాయం వ్యక్తం చేశారు.



అంతేకాకుండా ఓటర్ లిస్టులో ఉన్న అవకతవకలను సరి చేసేందుకు ఈ నెల 13న ఓటర్ లిస్టులను గ్రామాల వారిగా డిస్ట్రిబ్యూట్ చేయడం జరిగిందని దీనిపై అభ్యంతరాలను స్వీకరించేందుకు ఈనెల 14వ తేదీ నుండి 21వ తేదీ వరకు ఆబ్జెక్షన్ అభ్యంతరాలు స్వీకరించి క్లోజ్ చేస్తామని అన్నారు. అనంతరం వీటిని పరిశీలించిన తర్వాత ఈనెల 28 ఫైనల్ పబ్లికేషన్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఏ గ్రామంలోనైనా పంచాయతీ కార్యదర్శులు గానీ అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్న ఓటర్లకు సహకరించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే తమ దృష్టికి తీసుకురావాలని వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ పూర్ణచందర్ రెడ్డి, కానాపురం పంచాయతీ కార్యదర్శి నిశాంత్ కుమార్, వివిధ పత్రిక విలేకరులు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే ఇంట విషాదం

**– గుండెపోటుతో ఎమ్మెల్యే శ్రీ గణేష్ అక్క మృతి**

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ సెప్టెంబర్ 19 :**

కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీగణేష్ ఇంట విషాదం చోటుచేసుకుంది. బుధవారం సాయంత్రం 7 గంటలకు ఎమ్మెల్యే శ్రీగణేష్ పెద్ద అక్క విజయకుమారి గుండె పోటుతో మరణించింది. కారానాలోని బంధువుల ఇంటికి వెళ్ళి వస్తున్న సమయంలో ఘటన చోటు చేసుకుంది. తిరుమలగిరిలోని ఒక ప్రైవేట్ హాస్పిటల్ కి తీసుకువెళగా డాక్టర్లు చనిపోయినట్టు నిర్ధారించారు. ఈ దుర్ఘటనతో తుకారాం గేట్ లోని ఎమ్మెల్యే నివాసంలో విషాదం చోటుచేసుకుంది. ఎమ్మెల్యే శ్రీగణేష్ తల్లీ తండ్రులకు 8 మంది సంతానం కాగా ఇద్దరు అక్కలు, నలుగురు అన్నలు ఒక తమ్ముడు, పెద్ద అన్న తాజన్నా 2015లో చనిపోయారు. ఇప్పుడు పెద్ద అక్క విజయకుమారి చనిపోయారు. విజయకుమారి భౌతికగాయనికి పలువురు రాజకీయనా నాయకులు, కాంగ్రెస్ శ్రేణులు నివాళు అర్పించారు. అనంతరం మెటుగుడ్డలోని ఎస్టి ఆంథోనీ చర్చలో ప్రార్ధనలు జరిపి, బోయగూడాలోని క్యాథలిక్ సీమెట్రీలో అంతక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలతో పాటు పార్టీల నేతలు అంతిమయాత్రలో పాల్గొన్నారు.





## ఘనంగా మిలాద్ ఉన్ నబి వేడుకలు

**– ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం, కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్, బిఆర్ఎస్ నేతలు..**

**ఫోకస్ న్యూస్, ఓల్డ్ బోయిన్పల్లి కంటోన్మెంట్ సెప్టెంబర్ 19:**

ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ లోని మిలాద్ ఉన్ నబి పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొన్నారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కూకట్ పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు, ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ హాజరై ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. అనంతరం వారు మాట్లా డుతూ.. మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజు వేడుకలకు ఘనంగా జరుపుకోవడం చాలా సంతోషమన్నారు. ఆయన చేసిన బోధనలను గుర్తు చేసుకుంటూ ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ లోని వివిధ ప్రధాన రహదారులలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి పెద్ద ఎత్తున పోలీస్ అధికారులు పటిష్ట బందోబస్తు నడుమ ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకునే విధంగా ఎక్కడికక్కడ పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకొని, కార్యక్రమాల ను సజావుగా సాగేటట్లు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేతలు నరేందర్ గౌడ్, కర్రె జంగయ్య, మక్కల నర్సింగ్ రావు, సయ్యద్ ఇజాజ్ భాయ్, ఇర్ఫాన్ బాయ్, మేకల హరినాథ్, బుర్రి యాదగిరి, ముస్లిం మేకలు బబ్లు భాయ్, సామ్సన్ బాయ్, షఫీ బాయ్, అబ్బు బాయ్, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.







## చిన్నవంగరలో భూ న్యాయ శిబిరం

# భూ సమస్యల పరిష్కార సేవలు

- **భూచట్ట నిపుణులు నల్సార్ యూనివర్సిటీ ప్రొఫెసర్ భూమి సునీల్ కుమార్**

పెద్దవంగర ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు సెప్టెంబర్ 19

చిన్నవంగర గ్రామంలో తెలంగాణలోని ప్రతి పల్లెలో వందల కుటుంబాలు భూ సమస్యల చిక్కుల్లో పడి సతమతమవుతున్నారు. భూమి ఉన్న, పట్టా కాకున్నా, ధరణిలో ఎక్కకనో నిషేదిత జాబితా వలలో చిక్కుకొని ఇబ్బంది పడుతున్న తరుణంలో రైతులకు ఉచిత న్యాయ సలహాలు అందించడానికి మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలం, చిన్నవంగర గ్రామంలో తెలంగాణ సోషల్ మీడియా ఫోరమ్, గ్రామీణ న్యాయ పీఠం మరియు లీఫ్స్ సంస్థ ఆధ్వర్యంలో సోషల్ మీడియా ఫోరమ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కరుణాకర్ రెడ్డి నేతృత్వంలో భూ న్యాయ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భూచట్ట నిపుణులు నల్సార్ యూనివర్సిటీ ప్రొఫెసర్ భూమి సునీల్ కుమార్ మాట్లాడుతూ ధరణి లేదా ఇతర భూమి సమస్యలు ఉన్న రైతులకు భూ న్యాయ శిబిరాలతో బాధితులకు, రైతుల సమస్యలకు పరిష్కార మార్గాలను తెలుసుకోవచ్చని అన్నారు. భూ సమస్యలు ఉన్న రైతులు వాటి పరిష్కారం ఎలాగో తెలియక గందరగోళంలో ఉన్నవారికి భూ న్యాయ శిబిరం ద్వారా సలహాలు, సూచనలు అందజేస్తామన్నారు. ఈ అవకాశాన్ని తెలంగాణ రైతాంగం సద్వినియోగం చేసుకోవాలని, రైతు శ్రేయస్సు కోసం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని తెలంగాణ రైతాంగం చేదోడువాదోడుగా నిలవాలని కోరారు. ఎమ్మెల్సీ, టీజేఎస్ అధ్యక్షుడు ప్రొ.కోదండరాం మాట్లాడుతూ.. రాష్ట్రంలో భూ సమస్యలు లేని గ్రామాలే లక్ష్యంగా రైతులకు భూమి హక్కుల పరీక్షలు చేసి క్షేత్ర స్థాయిలో ఉన్న భూ సమస్యలపై అధ్యయనం, పరిష్కార మార్గాలను అన్వేషించాలనే సంకల్పంతో భూ న్యాయ శిబిరాలకు శ్రీకారం చుట్టారన్నారు. గత ప్రభుత్వం గ్రామ స్థాయిలో పరిష్కారమయ్యే పనిని రాష్ట్ర స్థాయి అధికారులకు అప్పగించిందని విమర్శించారు. ధరణి సమస్యలు అన్నీ ఇన్నీ కావని, వాటి పరిష్కార మార్గాలను వెతకడానికే తాజాగా కమిటీని నియమించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో మహేందర్ కరుణాకర్ రెడ్డి ఎక్స్ ఎంపిటిసి సౌజన్య నాగేష్ యాసారపుకృష్ణ రవి రెడ్డి వల్లపు హరీష్ శివరాత్రి విష్ణు గూడెల్లి సుధాకర్ యాసారపు రవి ప్రవీణ్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్‌కి ఎంపికైన

# గ్రీన్ వుడ్ పాఠశాల విద్యార్థిని

- **జాశ్వికను అభినందించిన కంటోన్మెంట్ స్పోర్ట్స్ అసోసియేషన్ చైర్మన్ జంపన ప్రతాప్**

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్-సెప్టెంబర్ 19:

హకీంపేట స్పోర్ట్స్ స్కూల్‌లో జులై 11.12 తేదీల లో నిర్వహించిన రాష్ట్రస్థాయి క్రీడా పాఠశాలకు సెలక్షన్స్ నిర్వహించారు. బోయిన్ పల్లికి చెందిన మీసాల ఎల్లేష్ సుప్రజల కుమార్తె జాశ్విక 4వ తరగతి క్రీడ పాఠశాలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కంటోన్మెంట్ స్పోర్ట్స్ అసోసియేషన్ చైర్మన్ జంపన్న ప్రతాప్ జాశ్వికను అభినందించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం చదువుతోపాటు క్రీడలకు కూడా ప్రోత్సహిస్తు న్నారని చెప్పారు. చదువుతోపాటు క్రీడల్లో రాణించి మంచి పేరు తీసుకురావాలని జంపన్న ప్రతాప్ తెలిపారు.





# నకిలీ డాక్టర్‌ను వెంటనే శిక్షించాలి

- **న్యూ లైఫ్ ప్రైవేటు ఆర్ఎంపి ఆసుపత్రి ముందు అఖిలపక్ష నేతల ధర్నా..**

అచ్చంపేట, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి)-ఆర్.భరత్ సెప్టెంబర్ 19:

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని జనరల్ ఆసుపత్రి ముందు కార్పొరేట్ స్థాయిలో ఏర్పాటు చేసిన న్యూ లైఫ్ ఆసుపత్రి నిర్వాహకుడు నకిలీ వైద్యుడు మహమ్మద్ శమిని వెంటనే అదుపులోకి తీసుకొని శిక్షించాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్ష నేతలు ఆర్ఎంపి ఆసుపత్రి ముందు గురువారం ధర్నా చేపట్టారు. తన వద్దకు వచ్చే మహిళల పట్ల అసభ్యంగా లైంగిక వేధింపులకు పాల్పడుతున్నట్లు తాడూరు మండలంలోని యాత్మతపూర్ గ్రామానికి చెందిన బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ నేపథ్యంలో బాధితురాలికి మద్దతుగా రెడ్డి మహిళ సంఘం నేతలు ఆసుపత్రి ముందు బైఠాయించి ధర్నా చేపట్టారు. వారికి మద్దతుగా సిపిఎం, సిపిఐ, బీఎస్పీ, కాంగ్రెస్, బిజెపి పార్టీల నేతలంతా ధర్నాలో పాల్గొన్నారు. ఎలాంటి అర్హత లేకపోయినా ఆసుపత్రి గోడలపై వైద్యులుగా చలామణి అవుతూ అమాయకులను వంచనకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి ఆసుపత్రులను వెంటనే సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ స్థాయిలో ఏర్పాటు చేసిన ఈ ఆసుపత్రిలో ఎలాంటి అనుమతులు లేకుండా అడ్డగోలుగా డబ్బులు దండుకుంటున్నారని అమాయక మహిళలను వారి శరీరాలతో దందాకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. దీంతో కొద్దిసేపు అక్కడ గందరగోళ్ల వాతావరణం నెలకొంది.





## బిఆరెస్ నేత ముందస్తు అరెస్ట్

- **సాయంత్రం విడుదల**

ఫోకస్ న్యూస్, శేరిలింగంపల్లి:

రుణమాఫీ కానీ రైతులకు మద్దతుగా కేసీఆర్ ఇచ్చిన చలో ప్రజా భవన్ పిలుపు మేరకు శేరిలిం గంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా ను ముందస్తు చర్యగా రాయదుర్గం పోలీసులు ఉదయం 05.00గంటల కు ఖాజాగూడ లోని ఆయన నివాసం లో అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. అనంతరం సొంత పూచికోత్తు పై వదిలేశారు. ఇదే నా ప్రజా పాలన? ఇదేనా ఇందిరమ్మ రాజ్యం అని సాయిబాబా ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.



## క్యాన్సర్ అవగాహన కార్యక్రమానికి స్పీకర్ ప్రసాద్ కుమార్‌ను ఆహ్వానించిన గ్రేస్ సంస్థ సభ్యులు

ఫోకస్ న్యూస్,శేరిలింగంపల్లి:

ప్రజలలో క్యాన్సర్‌పై అవగాహన కల్పించడం లో భాగంగ గత దశాబ్ద కాలంగా రన్ ఫార్ గ్రేస్ కార్యక్రమాన్ని గ్రేస్ సంస్థ నిర్వహిస్తుంది. ఈ ఏడాది శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గోచిబౌలి స్టేడియంలో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి సామజిక, రాజకీయ, సిని ప్రముఖులు హాజరు అయితున్న నేపద్యంలో తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను శేరిలింగంపల్లి డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ టీపీసీసీ కార్యదర్శి సామ్యూల్ కార్తీక్ మరియు సంస్థ ప్రతినిధులు ప్రత్యేకంగా ఆహ్వానించారు.

### చిన్నారి లాస్విత ఘన సన్మానం

తొర్రూర్, (నేటి ఫోకస్ న్యూస్)-సెప్టెంబర్ 19:

లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ టీచర్స్ నిర్వహించిన ఐదవ ఇంస్టాలెసన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం గురుపూజోత్సవం కార్యక్రమం లో చిన్నారి లాస్విత సన్మానం చేసారు. నూతన కార్యవర్గం అధ్యక్షులు చింతల సురేష్ ప్రధాన కార్యదర్శి వెలిదే సురేష్ కుమార్ కోశాధికారి అడ్డ వెంకన్న ల ప్రమాణ స్వీకరంలో భాగంగా చిన్నారి లాస్విత యొక్క స్వాగత నృత్య ప్రదర్శన అతిథులందరిని ఆకట్టుకుంది. ఈ సందర్బంగా చిన్నారి లాస్విత ను పూర్వ జిల్లా గవర్నర్ లయన్స్ శ్రీ యన్. వెంకటేశ్వర రావు చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ కుందూరు వెంకట్ రెడ్డి లయన్ డా. రాజేందర్ రెడ్డి లయన్ క్లబ్ తమ్మేరా లక్ష్మీ నరసింహారావు లయన్ చంద్రశేఖర్ ఆర్యా మాజీ అధ్యక్షులు ప్రదీప్ రెడ్డీ కిషన్ రెడ్డి లయన్స్ క్లబ్ ఆఫ్ టీచర్స్ సభ్యులు లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ వినాయక ఫ్రెండ్స్ అధ్యక్షులు పద్మం యాదగిరి కంధకట్ల సోమశేఖర్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మిమిక్రీ శ్రావణ్ మరియు చిన్నారులు విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.